తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
11 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 92
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## శాటిలైట్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్

ప్రయాణించిన దూరానికే ఛార్జ్

న్యూఢిల్లీ,
శాటిలైట్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ వసూలు దిశగా మరో ముందడుగు పడింది. ఎప్పటి నుంచో ఈ విధానాన్ని తీసుకొస్తామని ప్రకటిస్తూ వస్తున్న కేంద్ర రవాణా శాఖ.. తాజాగా దీన్ని నోటిఫై చేసింది. ఈ మేరకు జాతీయ రహదారుల ఫీజు నిబంధనలను సవరిస్తూ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం.. టోల్ ప్లాజాల వద్ద కొత్తగా గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారిత టోల్ విధానం అమల్లోకి రానుంది. ప్రస్తుతం అనుసరిస్తున్న ఫాస్టాగ్,

-మిగతా 2 లో

# దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్




- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక భూమిక
- రుణాన్ని రీ స్టక్చ్రర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి
- 16వ ఆర్థిక సంఘం భేటీలో సీఎం రేవంత్ సూచన




హైదరాబాద్,
దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ

-మిగతా 2 లో



## తెలంగాణలో మూడు నెలల్లో బీసి కులగణన

పిటిషన్‌పై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,
తెలంగాణలో కులగణన విషయం హైకోర్టుకు చేరింది. కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ రిట్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో బీసీసీ కుల గణన మూడు నెలల్లో చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఎర్ర సత్యనారాయణ రిట్ పిటిషన్ విచారించిన న్యాయస్థానం ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు

-మిగతా 2 లో

## దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక



సైబర్ నేరాలనిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక
ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ
సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆవిర్భావోత్సవంలో అమిత్ షా

న్యూఢిల్లీ, దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల

-మిగతా 2 లో

## సుపరిపాలన పోయి..బుల్‌డోజర్ పాలన వస్తోంది

బలహీన వర్గాలపైనే మీ ప్రతాపమా రేవంతన్న
బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం



హైదరాబాద్, బడుగు, బలహీన వర్గాలకు సుపరిపాలన అందించాల్సింది పోయి.. వారి జీవితాలపైకి బుల్డోజర్లను పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల జీవితాలతో

-మిగతా 2 లో



## భారత్‌లో ప్రతి గంటకు 53 ప్రమాదాలు

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన

న్యూఢిల్లీ,
భారత్‌లో ప్రతి గంటకు 53 ప్రమాదాలు జరుగుతున్నాయని.. ఇందులో 19 మరణాలు నమోదవుతున్నాయంటూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రోడ్డు భద్రతపై వాహనాల తయారీ కంపెనీలకు ఆయన కీలక విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమ వేగంగా

-మిగతా 2 లో

# గతేడాది మాదిరే నిమజ్జనాలు



- నిమజ్జనం చేయకుండ నిరోధించాలని పిటిషన్
- పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు
- హుస్సేన్ సాగర్ చుట్టూ కంచె ఏర్పాటు
- నిమజ్జనాలపై తొలగని సందిగ్ధత

హైదరాబాద్,
హుస్సేన్ సాగర్ లో వినాయక నిమజ్జనానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏటా తరహాలోనే ఈసారి కూడా హుస్సేన్ సాగర్‌లో గణేష్ నిమజ్జనాలను నిషేధించాలని మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిటిషన్ విచారణ సందర్భంగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు

-మిగతా 2 లో



## గత ప్రభుత్వం అప్పులతో వడ్డీల భారం

రుణాలను రీ-స్టక్చ్రరింగ్ చేయాలి
పన్నుల వాటాను 41 50 శాతానికి పెంచాలి
ఆర్థిక సంఘానికి నివేదించినట్లు భట్టి వెల్లడి

హైదరాబాద్,
రాష్ట్రానికి భారంగా మారిన రుణాలను రీ-స్టక్చ్రరింగ్ చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి చేసిన విజ్ఞప్తులను ఆయన వెల్లడించారు. కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని విన్నవించినట్లు తెలిపారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే.. కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని, ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించు కునేలా

-మిగతా 2 లో

## పదిరోజుల తరవాత ఇల్లు చేరుకున్న చంద్రబాబు



పదిరోజులుగా వరదబాధితుల కోసం కలెక్టరేట్‌లోనే

విజయవాడ,
పది రోజుల తర్వాత విజయవాడ కలెక్టరేట్ నుంచి సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసానికి వెళ్లారు. విజయవాడలో వరద బాధితుల కష్టాలు చూసి చలించిన సీఎం.. సహాయక చర్యలు పూర్తయ్యే వరకు కలెక్టరేట్‌లోనే ఉంటానని శపథం చేశారు. చెప్పిన మాట ప్రకారం.. వరద సహాయక చర్యల పర్యవేక్షణకు 10 రోజులు కలెక్టరేట్ ప్రాంగణంలో బస్సులోనే బస చేశారు. కలెక్టరేట్‌ని సీఎంవోగా చేసుకుని ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. మంత్రులు, ఉన్నతాధికారులకు డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ.. లక్షలాది మందికి

-మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్

(మొదటి తరువాయి)

కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపాఠంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు.

# దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక

(మొదటి తరువాయి)

సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్‌షా మంగళవారంనాడు మాట్లాడుతూ, సైబర్ బేస్డ్ డాటా రిజిస్ట్రీ ఏర్పాటు, సైజర్ క్రైమ్ సమాచారం షేర్ చేసేందుకు ఒక పోర్టల్, అనుమానితులు భవిష్యత్ నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు నేషనల్ రిజిస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలకు ఎల్లలు లేవని, సైబర్ సెక్యూరిటీ లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రధాన బ్యాంకులు, ÷నాన్షియల్ ఇంటర్మీడియేటరీస్, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐడీ ఇంటర్మీడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్ (సీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఈ ఏజెన్సీలు ఆన్‌లైన్ ఆర్థిక నేరాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా తక్షణ చర్యలకు దిగుతాయన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 'సహకార సమాఖ్య'కు ఒక ఉదాహరణగా సీఎఫ్ఎంసీ సేవలందిస్తుందన్నారు. మేవాత్, జామ్‌తాఢా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఛండీగఢ్, విశాఖపట్నం, గౌహతిలలో ఏర్పాటు చేసిన ఏడు జాయింట్ సైబర్ కోఆర్డినేషన్ టీమ్‌లు మంచి ఫలితాలను ఇస్తున్నట్టు అమిత్‌షా చెప్పారు. 'సైబర్ కమాండోస్' ప్రోగ్రాం కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీబీఐ వంటి సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్లకు చెందిన సుశిక్షితులతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీకి ఎదురవుతున్న ముప్పును ఈ టీమ్ సమర్ధవంతగా ఎదుర్కొంటుందన్నారు. డిజిటల్ స్పేస్‌ను సురక్షితంగా ఉంచడంలో రాష్ట్రాలు, కేంద్ర సంస్థలకు ట్రైన్డ్ సైబర్ కమాండోలు సహకరిస్తారని చెప్పారు. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం ఇండియాలోనే జరుగుతున్నందున సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

# గతేడాది మాదిరే నిమజ్జనాలు

(మొదటి తరువాయి)

ేయవద్దని, నీరంతా కలుషితం అవుతోందని పిటిషనర్ వాదనలు వినిపించారు. నిమజ్జనాల విషయంలో గతేడాది హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రస్తుతం కీలకంగా ఉన్న 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని విన్నవించారు. అయితే, పూర్తి వాదనలు విన్న తర్వాత ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చడానికి ఒప్పుకోలేదు. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషనర్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అలాగే ఆ పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు అయింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం మరోసారి ఆంక్షల ఉచ్చులో చిక్కుకుంది. హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జానికి క్రేన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తగ్గింది. హుస్సేన్‌సాగర్‌లో ఇప్పుడు ఎటు చూసినా ఇనుప జాలీలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు అనుమతి లేదనే బ్యానర్లు వాటికి కట్టారు. హుస్సేన్ సాగర్‌లో గణెళిష్ నిమజ్జనానికి అనుమతి లేదు.. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్లతో బ్యానర్లు కట్టారు. దీంతో హుస్సేన్ సాగర్లో గణెళిష్ విగ్రహాల నిమజ్జనం జరుగుతుందా..? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి ఇవ్వకుండా గతంలో ఉన్న ఆదేశాలు అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.. వినాయక నిమజ్జనం సందర్భంగా గతేడాది విగ్రహతయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. హుస్సేన్ సాగర్ సహా, హైదరాబాద్‌లోని జలవనరుల్లో ఎక్కడా విగ్రహాలు నిమజ్జనం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గతేడాది నిమజ్జానికి నాలుగు రోజుల ముందు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు ఈసారి అమల్లయ్యేలా చూడాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనంపై ఆంక్షల నేపథ్యంలో భాగ్యనగర ఉత్సవ కమిటీ సభ్యులు ఏం విధంగా స్పందిస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.. వాస్తవానికి వినాయక విగ్రహాల నిమజ్జనం వేళ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ రకాల విగ్రహాలతో ట్యాంక్‌బండ్ వద్దకు తరలివస్తారు? ప్రతి ఏడాది గణెళిష్ నిమజ్జనం సమయానికి ఈ అంశం తెర మీదికి వస్తుంది. దీంతో హైకోర్టు

సైతం ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించడం పరిపాటిగా మారింది. దానికి అనుగుణంగా బేబీ పాయింట్స్ ను ఏర్పాటు చేశామని, మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రభుత్వం వివరణ ఇస్తోంది.

# గత ప్రభుత్వం అప్పులతో వడ్డీల భారం

(మొదటి తరువాయి)

స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి 50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల జీతాలకంటే మిత్తీలకే ఎక్కువ వెచ్చించాల్సి వస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం అందించాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ కీలక దశలో ఉందని.. ఆర్థికంగా, వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 6.85 లక్షల కోట్లకు పైగా రుణభారంతో రాష్ట్రం సతమతం అవుతోందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉందని చెప్పారు. సంక్షేమ పథకాలను బలోపేతం చేయడం కోసం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇ క్కడ ఉందని చెప్పారు రాష్ట్రానికి. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయంలో భారీ తేడా ఉందని అన్నారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చెప్పారు.

## తెలంగాణలో మూడు నెలల్లో బీసి కులగణన

(మొదటి తరువాయి)

జారీ చేసింది. సత్యనారాయణ తరఫున నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫున వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ప్రభుత్వానికి మూడు నెలల గడువు ఇచ్చింది. ఆ లోపు బీసీ గణన చేపట్టి నివేదిక సమర్పించాలని పేర్కొంది.

## శాటిలైట్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్

(మొదటి తరువాయి)

ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ టెక్నాలజీకి అదనంగా ఈ కొత్త విధానం అమలు కానుంది. నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్‌తో కూడిన ఆన్ బోర్డు యూనిట్ కలిగిన వాహనాలు టోల్ ప్లాజా మీదుగా వెళ్లినప్పుడు.. ప్రయాణించిన దూరానికి గానూ టోల్ ఫీజు ఆటోమేటిక్‌గా చెల్లింపు జరిగిపోతుంది. ఈ తరహా వాహనాలకు ప్రత్యేక లేన్‌లను అమర్చనున్నారు. నావిగేషన్ డివైజ్ లేని వాహనాలకు సాధారణ టోల్ ఛార్జీలే వర్తిస్తాయి. అలాగే, కొత్తగా 20 కిలోమీటర్ల వరకు జీరో టోల్ కారిడార్‌ను తీసుకొచ్చారు. అంటే జాతీయ రహదారిపై 20 కిలోమీటర్ల వరకు టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఆపై ప్రయాణిస్తే దూరానికి తగ్గట్లు టోల్ చెల్లించాల్సి ఉంటుంది. టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తోంది. ఒకప్పుడు మాన్యువల్‌గా చెల్లించే విధానం ఉండగా.. కొన్నేళ్ల క్రితం ఫాస్టాగ్‌ను తీసుకొచ్చారు. దీంతో కొన్ని సెకన్ల పాటు వాహనం ఆపి తర్వాత ముందుకెళ్లాల్సి ఉంటుంది. పైగా కిలోమీటర్లతో సంబంధం లేకుండా టోల్ చెల్లించాల్సిందే. కొత్త విధానంలో వాహనంలో ఉండే డివైజ్ ఎంత దూరం ప్రయాణించిందీ లెక్కగడుతుంది. దీంతో ప్రయాణించిన దూరానికే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. పైగా టోల్ ఎ÷-లాజాల వద్ద ఆగాల్సిన అవసరం లేదు. తొలుత ప్రధాన జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ఈ విధానాన్ని అమలు చేసి... తర్వాత దేశవ్యాప్తంగా తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

## సుపరిపాలన పోయి.. బుల్‌డోజర్ పాలన వస్తోంది

(మొదటి తరువాయి)


చెలగాట మాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాయకష్టం చేసి, పస్తులుండి సంపాదించుకున్న ఆస్తిని నేలపాలు చేసిన రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ నిప్పులు చెరిగారు.నాడు వేదాలు వల్లించినందుకు మా నాలుకలను కోశారు.. శ్లోకాలను విన్నందుకు మా చెవుల్లో సీసం పోశారు.. తపస్సు చేసినందుకు మా శంభూకుడి తల నరికారు.. విశ్వాంతరాలను శోధించాలనుకొన్న మా రోహిత్ వేములను ఉరి వేశారు.. గుర్రాలనెక్కినందుకు, మీసాలు పెంచినందుకు రాళ్లతో కొట్టి చంపారు.. చదువుకుందామని గురుకులాలకొస్తే మా మట్టి దేహాలనుండి వాసనొస్తుందని ద్వేషిస్తారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. నేడు.. పొట్టచేతబట్టుకొని పట్నమొచ్చి పస్తులుండి, పిల్లలను చదివించుకుందమంటే మా గుడిసెలను కూలగొట్టి చివరికి మా బిడ్డల పుస్తకాలను కూడా ధ్వంసం చేస్తున్నరు అని ఆర్ఎప్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో.. జ్ఞానం నశించాలి.. అజ్ఞానం వర్ధిల్లాలి.. అమరులు ఒక కల.. తెలంగాణ ఒక వధ్యశిల.. ప్రజలు రోడ్లమీదనే బతకాలి.. హైడ్రా మాత్రం బాగా బతకాలి.. బంగళాల్లో సేదదీరుతున్న రేవంతన్న భట్టన్నలు మాత్రం వర్ధిల్లాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరగా ప్రతీకార పాలన జిందాబాద్ అంటూ తన ట్వీట్‌ను ఆర్ఎస్పీ ముగించారు.

## భారత్‌లో ప్రతి గంటకు 53 ప్రమాదాలు

(మొదటి తరువాయి)

అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. రహదానులపై వాహనదారులు, పాదచారులకు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన సొసైటీ ఆఫ్ ఇండియాన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ 64వ వార్షిక సదస్సులో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడంపై భాగస్వాములు దృష్టి సారించాలని కోరారు. దేశంలో అందరికీ సురక్షితమైన రహదానులను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. డ్రైవర్లు స్థానిక నియమాలు, నిబంధనలపై అవగాహన కలిగి ఉన్నారని, అలాగే వాహనాలు నడపడం, నడపడంలో నైపుణ్యం కలిగి ఉండేలా డ్రైవింగ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని తయారీదారులను కోరారు. దేశంలో ప్రతి గంటకు 53 ప్రమాదాలు, 19 మరణాలు సంభవిస్తున్నాయని.. ఈ విషయంలో ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. ప్రమాదాల్లో 45శాతం ద్విచక్ర వాహనాలతో, 20శాతం పాదచారులతోనే జరుగుతున్నాయన్నారు. శిక్షణ పాఠశాలలు ఏర్పాటు చేయగలిగితే డ్రైవర్లకు శిక్షణ ఇవ్వగలమని.. ఇది నిజంగా సానుకూల పరిష్కారం కావచ్చన్నారు. నాసిరకం రోడ్ల నిర్మాణం, సూచికలపై కేంద్ర రోడ్లు రహదారుల శాఖ దృష్టి సారించిందన్నారు. వాహనాల భద్రతను సైతం నొక్కి చెప్పారు. భారత్ ఎన్‌క్యాప్ ప్రాముఖ్యతను సైతం ఆయన హైలెట్ చేశారు.

## పదిరోజుల తరవాత ఇల్లు చేరుకున్న చంద్రబాబు



(మొదటి తరువాయి)

ఫుడ్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ గంటల వ్యవధిలో పంపిణీ చేయించారు. సీఎం కాన్వాయ్ వెళ్లని శివారు ప్రాంతాలకు కూడా వరద నీటిలోనే జేసీబీపై వెళ్లి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు బాధితుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులకు ఆహారం, తాగునీరు చేరవేసేందుకు హెలికాప్టర్లు, డ్రోన్లు వినియోగించారు. వినాయక చవితి, పెళ్లి రోజును కూడా సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌లోనే జరుపుకొన్నారు. వరద సహాయక చర్యల్లో పాల్గొన్న వారికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

# సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండాలు ఏకం కావాలి





**-మనువాదానికి ఎర్రజెండా ల ఐక్యతే ఏకైక ప్రత్యామ్నాయం**

**-యంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్**

**తరంగాలు / హైదరాబాద్ :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా లు ఏకం కావాలని యంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. మంగళవారం యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ప్రారంభ సభ ఓంకార్ భవన్ బి యన్ హాల్ బాగ్ లింగంపల్లి లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వస్కుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా యంసిపిఐ (యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ హాజరై మాట్లాడుతూ నేడు ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి దొరలు, జాగీర్దాల నుంచి, నైజాం ముష్కర రాబందుల నుంచి విముక్తి సాదించిన గడ్డ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డ ఈ గడ్డ కు ప్రపంచంలో నలు దిశల పేరు ప్రఖ్యాతులు రావటానికి ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కారణం అని అన్నారు.అశేష త్యాగాల చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర అని నాడు బాషా వివక్ష కు వ్యతిరేకంగా, దొరలు, జాగీరు దారులు సాగించే వెట్టిచాకిరి, లేవి గల్లాలకు వ్యతిరేకంగా, మహిళలపై సాగుతున్న అత్యాచారానికి వ్యతిరేకంగా, భూమి భుక్తి విముక్తి కోసం సాగిన మహత్తర పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు.ఈ పోరాటం పై భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ ఎంత నిర్బంధం సాగించారో వీరికి అండ దండలు గా ఉన్న రజాకార్లు, పటేల్ యూనియన్ సైన్యం తో తెలంగాణ సాయుధ పోరాటం పై విచక్షణ రహితంగా సాగించిన నరమేధం లో 4000 మంది తెలంగాణ బిడ్డలు నాడు వీరమరణం చెందారన్నారు. దీని పలితంగా మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేసి, పది లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర ఈ సాయుధ తెలంగాణ పోరాట చరిత్ర ది అని తెలిపాడు. ఈ పోరాటం లో నాడు బీంరెడ్డి నరసింహారెడ్డి, దేవుల పల్లి వెంకటేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, మద్ది కాయల ఓంకార్, నల్ల నరసింహులు,దర్మ బిక్షం, ముగ్దుం మైనోద్దీన్, మద్ది కాయల లక్ష్మిక్క , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, రామచంద్ర రెడ్డి, ఇలా ఎందరో యోధులు కలిసి సాగించిన ఈ పోరాట స్ఫూర్తితో నేడు చీలిన ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ లు అన్ని కూడా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు ఏకం కావడమే మనువాదానికి నిజమైన ప్రత్యామ్నాయం అని అన్నారు.కమ్యూనిస్టు పార్టీ లు చీలిక వలన తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధం లేని బిజెపి వారు,ఈ మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లీం కొట్లాట గా చిత్రీకరణ చేస్తున్న తీరు కమ్యూనిస్టు ఉద్యమం చీలికయే కారణం అని వీళ్ళకి సరైన బుద్ది చెప్పాలంటే ఎర్రజెండా లు అన్ని ఈ సాయుధ పోరాట వార్షికోత్సవ స్ఫూర్తితో ఏకం కావాలి అని పిలుపునిచ్చారు.ఈ సభలో యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి,వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న,కుంభం సుకన్య, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్,యన్ రెడ్డి హంసా రెడ్డి, యస్ కే నజీర్,వి తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, గుండె బోయినా చంద్రయ్య, మైదంశెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, గాదె మల్లేష్,పి.భాగ్యమ్మ, తాండ్ర కళావతి, వస్కుల సైదమ్మ, వంగల రాగసుధా, మాస్ సావిత్రి, జబ్బర్ నాయక్, గడ్డం నాగార్జున, పోతుకంటి కాశీ, పల్లె మురళి తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నామని మీకేం కాదనే ధైర్యం ఇవ్వండి

**-సహాయక చర్యలో నిమగ్నమవ్వండి**

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్**

**-కాంగ్రెస్ యువ నాయకులు సురభి నాయక్**








**తరంగాలు/ ఖమ్మం బ్యూరో:-**
ఖమ్మం బొక్కల గడ్డ ఏరియాలో బాధితులను పరామర్శించి వారికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ భోజనాలు ఏర్పాటు చేశారు వరదలలో కొట్టుకుపోయిన నోట్ బుక్స్ విద్యార్థులు కాలేజీకి పోవట్లేదు బుక్స్ లేవని సమాచారం తెలుసుకున్న తుమ్మల యుగంధర్ వెను వెంటనే స్పందించి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ డాక్టర్ తుమ్మల యుగంధర్ 1200 మంది విద్యార్థులకు అందజేశారు

## జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం






**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్, రెవెన్యూ జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్, జిల్లా అధికారులు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిందని వారి పోరాటం తెలంగాణ ప్రజలకు ఎంతగానో ఉపకరించిందని భూస్వాములు దొరలను గడగడలాడించి పేద రైతు కూలీలను కాపాడి రజాకార్లను తరిమికొట్టిన దీరవనితని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికారులు మందడి ఉపేందర్ రెడ్డి, ఏవో జగన్, డి ఆర్ డి ఏ పి డి నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, రజక సంఘాల జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ , జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శివకుమార్, రజక సంఘాల రాష్ట్ర మహిళా కన్వీనర్ రత్నపురం పద్మ, రజక సంఘాల జిల్లా కార్యదర్శి మరి కుక్కుల శ్రీనివాస్ మరియు జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయకుడికి పూజలు



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో మంగళవారం రోజు మహిళలు భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహించారు. పంటలు బాగా పండి ప్రజలంతా మంచిగా ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ, పూజ ,జ్యోతి ,సంగీత, లావణ్య, పావని ,రజిత, వాణి, ధనమ్మ, విజయ,లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు

## కందాల రంగారెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హైదారాబాద్ నారపల్లిలో ఉంటున్న యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట మాజి సర్పంచ్ కందాల రంగారెడ్డిని మంగళవారం రోజు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**
భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక తెలంగాణ వీర వనిత"చాకలి ఐలమ్మ" 39వ వర్ధంతి సందర్భంగా ఆలేరు మండల కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాలు ఆధ్వర్యంలో కురుమ సంఘం తరఫున ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కురుమ సంఘం సభ్యులతో కలిసి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించిన బండ పర్వతాలు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కలిసిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని నూతనంగా నియామకమైన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి,వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, డైరెక్టర్లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద చేసినారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా, వైస్ చైర్మన్ గా,డైరెక్టర్లు గా నియమించడం కోసం కృషి చేసిన విప్ బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా,డైరెక్టర్లుగా ఎన్నికైనందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది అని అన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో (చిట్యాల) చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు మండల రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అంటూ ఆమె వీరోచిత పోరాటాన్ని కొనియాడారు.భూమి, భుక్తి,వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో దొరలు,దేశ్ముఖ్లు, రజాకార్లదురాగతాలను ఎదిరించిన వీర వనితఐలమ్మఅన్నారు.కొంగు నడుముకు చుట్టి,కొడవలి చేపట్టి నైజాం సర్కార్తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ అన్నారు.హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండిపై ఆమె విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, జనాభా ప్రాతిపదికన రాజకీయంగా అవకాశం కల్పించాలని ఇందిరమ్మ ఇండ్లు 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి వలిగొండ మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి వడ్డెబోయిన వెంకటేశం ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డిరేపాక మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్ ఎర్ర మహేష్ బూడిద భాస్కర్ ప్రవీణ్ బాలరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బూనాది గానీ కాల్వను పూర్తి చేయాలని మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభించిన సిపిఎం





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రములో సిపిఎం జిల్లా కార్యదర్శి జాంగిర్ ఆధ్వర్యంలో బూనాదిగాని కాల్వ (ధర్మారం కాల్వ )పనులను పూర్తి చేసి ,గోదావరి జలాలను అందించాలి అని మంగళవారం రోజుమోటార్ సైకిల్ యాత్రను అడ్డగూడూరు మండల కేంద్రం నుండి ప్రారంబించారు.మోత్కూర్ మండలం నుండి ఆత్మకూరు(ఎం) మండలం చేరుకున్న మోటార్ సైకిల్ యాత్ర.మంగళవారం రోజు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్.అనంతరం వారు మాట్లాడుతూ బూనాది గానీ కాల్వను పూర్తి చేసేవరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కాల్వ పూర్తి అయితే రైతులకు సాగునీరు త్రాగునీరు అందుబాటులోకి వస్తుంది అని అన్నారు.ఈ యాత్ర ఆత్మకూరు(ఎం)చేరుకున్న సందర్భంగా మండల సిపిఎం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పలికిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్ నేత, రాచమల్ల సత్తయ్య,నోముల నర్సిరెడ్డి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు, రాజపేట మండలాల్లో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో కాసులబాధ శశి ప్రీతం (బన్నీ)తండ్రి కాసులబాధ హరి ఇటీవల మరణించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం రాజపేట మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి ఎర్రగోకుల జేశ్వంత్ తల్లి ఎరగోకుల సత్తమ్మ ఇటీవల మరణించారు. వారి చిత్ర పటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్,కౌన్సిలర్లు మరియు వార్డు అధ్యక్షులు, రాజపేట బిఆర్ఎస్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## స్వర్గీయ చాకలి ఐలమ్మకి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**
హైదరాబాద్ లోని అసెంబ్లీ కార్యాలయంలో వీర వనిత స్వర్గీయ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తొలితరం తెలంగాణ సాయుధ పోరటాయోధురాలు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయాలను సాధించాలన్నారు.

## ఆదర్శ నగర్ లో వినాయకుడి పూజలో పాల్గొన్న పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ పట్టణంలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో గణనాధుని ప్రతిష్టించారు. మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రామారావు శిరీష, రాము దంపతులు, ఏర్పాటుచేసిన పూజలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు' బక్కి అశోక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వీరితో పాటు మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు ' మాధడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు' ఈదునూరు ప్రభాకర్, ఏకాంతం,టిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీత్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:**
నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్ల శివకుమార్,నెక్కొండ మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ, మనుబోతుల రమణారెడ్డి ఆధ్వర్యంలో అజ్మీత్ కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు.గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందిన అజ్మీత్ కుటుంబానికి గుండ్రపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు 100 కేజీల బియ్యాన్ని అందించి,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుండ్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్దరి రంజిత్, గొప్పగాని బాలరాజు, ఎల్లబోయిన కుమారస్వామి, ఎండి అంకుస్, దొంగల అనిల్, రఘు పఠాన్, రుజ్జు పఠన్, యాకూబ్, కడబోయిన రాకేష్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# మా డిగ్రీ కళాశాల మాకే కావాలి

### -ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు బీజేవైఎం ధర్నా




**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**
భారతీయ జనతా యువ మెర్చ ఆధ్వర్యంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ అధ్యక్షతన మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడ్డ తరగతుల పురుషుల డిగ్రీ గురుకుల కళాశాల తరలించే ప్రయత్నాన్ని మానుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా చేసి క్యాంప్ ఆఫీస్ గేటుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉర్కూరి అశోక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే ప్రభుత్వ వెనుకబడిన తరగతుల పురుషుల డిగ్రీ గురుకుల కళాశాలను తరలించడం మానుకోవాలని యువ మోర్చా కార్యకర్తలు గత కొద్ది రోజులుగా ఉద్యమాలు చేస్తున్న స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ఈ జిల్లాకు కేటాయించిన కళాశాలను మరో జిల్లాకు ఎందుకు తరలిస్తున్నారు ? కళాశాలను తలరిస్తుంటే స్థానిక ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఏం చేస్తున్నారు? తేవడం చేత కాకపోయినా ఉన్న వాటిని పరిరక్షించుకోవడం వారి బాధ్యత కాదా? వెంటనే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించాలి. కళాశాలని తల్లిదండ్రులు కూడా ఆపడానికి ప్రయత్నించాలి. ప్రయత్నించడంలో భారతీయ జనతా పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని ఆయన అన్నారు. లేనియెడల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఎక్కడికక్కడ అడ్డుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గపతి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ మనకు కేటాయించిన బీసీ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలను రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలానికి తరలించడం మానుకోవాలి అక్కడ గత మూడు సంవత్సరాలుగా 140 మంది అడ్మిషన్ పొందారు. అవసరం ఉంటే అక్కడి కళాశాలని ఇక్కడికి తీసుకురావాలని ఆయన ప్రజాప్రతినిధిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా ఓబిసి మోర్చా నాయకులు అచ్చయ్య, శ్రీనివాస్ నాయక్, దయ్యాల కుమారస్వామి, కమిటికారి కృష్ణ, భువనగిరి సదా ఆనందం గౌడ్, ముక్కర్ల గణేష్, తంగళ్ళపల్లి గిరిధర చారి, పల్లెపాటి వేణుగోపాల్, మంగు నరసింహారావు, మేకల పాండు, రేగురి అమరేందర్, కూరపాటి శ్రవణ్, మహేష్ గౌడ్, బుంగమట్ల మహేష్, దాసరి శ్రీకాంత్ గౌడ్, కర్రె మల్లేష్ ముదిగొండ మహేష్ సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని ప్రతిష్టించిన నెంటూర్ హనుమాన్ భక్త బృందానికి సన్మానం

### -భక్తిరత్న రామకోటి రామరాజు



**గజ్వేల్ తరంగాలు/**
మట్టి గణపతులనే వాడాలని గత 20సంవత్సరాల నుండి ప్రచారాన్ని నిర్వహించి మట్టి గణపతులను అందిస్తూ భారీ మట్టి వినాయకులను ప్రతిష్టించిన వారిని కూడ ప్రోత్సాహిస్తుంది శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. అందులో భాగంగా మంగళవారం నాడు వర్గల్ మండల్ నెంటూర్ గ్రామానికి చెందిన హనుమాన్ భక్త బృందం వారు భారీ మట్టి గణపతిని ప్రతిష్టించిన సందర్బంగా వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్బంగా మాట్లాడుతూ గత 4సంవత్సరాల నుండి కూడ మట్టి విగ్రహాన్నే ప్రతిష్టించి ఎంతో మందికి వీరు స్ఫూర్తి దాయకంగా నిలిచారన్నారు. పర్యావరణ పరిరక్షణలో అందరు బాగాస్వాములు కావాలని కోరారు. ప్లాస్టరప్ ప్యారీస్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కి చిట్యాల ఐలమ్మ పేరు పెట్టాలి

### -తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు,



**తరంగాలు/ఖమ్మం/టౌన్/**
బీసీ ,ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యం లో సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరిపారు .ఈ సందర్భంగా పాత కలెక్టర్ ఆఫీసు ముందు ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణా రావు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం మరియు విస్నూర్ దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి కి వ్యతిరేకంగా అలుపెరగని ఉద్యమం చేసి వీరనారీమణిగా పేరు ప్రఖ్యాతలు పొందిన ధీశాలి అని ప్రస్తుతించారు . చిట్యాల ఐలమ్మ పెరిగిన జిల్లా అయిన జనగాం జిల్లాకి చిట్యాల ఐలమ్మ గా నామకరణం చేయాలన్నారు.భూస్వాములకు వ్యతిరేంగా పోరాడి10 లక్షల ఎకరాల భూమిని పే ప్రజలకి పంచిపెట్టిన అబల మన ఐలమ్మ. బహుజనులందరు ఐలమ్మ నీ స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం అనే అంతిమ లక్ష్యాన్ని సాధించాలన్నారు . ఈ కార్యక్రమంలో ధామల్ల సత్యనారాయణ ,గొట్టిముక్కల శ్రీనివాస్ ,కరుణాకర్ గౌడ్ ,జల్లిపల్లి సైదులు ,వెంకన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

### -అదనపు కలెక్టర్ కు వరద బాధితుల సమస్యలను వివరించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ గౌడ్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అర్పణపల్లి గ్రామం వట్టి వాగు పొంగి పోర్లడం తో వరద ప్రభావంతో దెబ్బతిని,నీట మునిగిన వడ్డెర కాలనీ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అధికారులతో కలిసి సందర్శించారు. దెబ్బతిన్న గృహాలను సందర్శించి బాధితులకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు.. గ్రామ ప్రజలకు నిరంతరం విద్యుత్, సౌకర్యం, తాగునీరు, పారిశుద్ధ్యం , వైద్య శిబిరలు నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు కమ్యూనిటీ హాల్ సందర్శించి గ్రంథాలయముకు ఈ కమ్యూనిటీ హాల్ ను వినియోగంలోకి తీసుక రావాలని అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నట్లు అయితే పారిశుద్య చర్యలు తీసుకోవాలని , వడ్డెర కాలనీ సాధారణ స్థితికి చేరే వరకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలనీ,ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రత్యేక అధికారి నిత్యం గ్రామాన్ని సందర్శించాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీవో, స్పెషల్ ఆఫీసర్, గ్రామ ఇంచార్జి మానస, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కారోబార్ రమేష్,గ్రామ సిబ్బంది పాలుగోన్నారు

## ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**పినపాక/తరంగాలు**
పినపాక మండల కేంద్రము లోకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సత్యనారాయణ అధ్యక్షత వహిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పట్ల గాడ్ థెరీసా మహిళా సంఘం వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ సురక్షిత లైంగిక సంబంధాలు కలిగి ఉండక పోవడం, రక్తదానం చేస్తున్నప్పుడు, రక్త పరీక్ష చేయకుండా రక్తాన్ని ఎక్కించడం, శుభ్రం చేయకుండా ఇతరులకు వాడిన సూదులు,సిరంజీలను వినియోగించడం, వ్యాధి ఉన్న గర్భవతికీ కలిగిన సంతానానికి వ్యాధి రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా డ్రగ్స్ ఉపయోగిస్తే సిరంజీలు ,సూదులు ఇతరులకు వినియోగించడం వంటి కారణాల వల్ల వ్యాధి సంక్రమించడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. కావునా విద్యార్థులు ఎయిడ్స్ పట్ల సరైనటువంటి అవగాహన ఏర్పరచుకొని వ్యాధి నివారణలో యువత భాగస్వాములు ఐ భారతదేశ నుండి ఈ ఎయిడ్స్ వ్యాధిని పారద్రోలడానికి విద్యార్థులందరూ నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# సికింద్రాబాద్ యశోద లో విజయవంతంగా యాంజియోప్లాస్ట్ శస్త్ర చికిత్స





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ (పి వి డి) కారణంగా తీవ్రమైన కుడి కాలు నొప్పి ఇతర సమస్యలతో బాదపడుతూ యశోద హాస్పిటల్స్ ని సంప్రదించిన 75 ఏళ్ల నర్సింహ మూర్తి కి యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ బృందం విజయవంతంగా చికిత్స నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. మూర్తి కి వ్యాధి నిర్ధారణ చేసిన తర్వాత డాక్టర్ డి.ప్రబాకార్ సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్,ఎండోవాస్కులర్ సర్జన్, డయాబెటెక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలోని వాస్కులర్ బృందం రైట్ లెగ్ డిజిటల్ సబ్ ట్రాక్షన్ యాంజియోగ్రఫీ (డి ఎస్ ఎ) యాంజియోప్లాస్టిని విజయవంతంగా నిర్వహించింది. రక్త ప్రసరణలో అడ్డంకుల కారణంగా కాలు నొప్పి రావడంతో అడ్డంకులు ఉన్నట్లు తొందరగానే నిర్ధారణకు వచ్చిన వైద్య బృందం మార్చి 22, 2024న అంజియోప్లాస్టీన్ నిర్వహించి,అడ్డంకిని తొలగించడంతో, రక్తప్రసరణ సాఫీగా పునరుద్ధరించబడింది.ప్రక్రియ విజయవంతం కావడంతో పేషంటు శస్త్రచికిత్స అనంతర సంరక్షణకు బాగా స్పందించారు.డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ "పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ అనేది ఒక తీవ్రమైన పరిస్థితి,దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే,అంప్యుటేషన్ వంటి సమస్యలకు దారితీయవచ్చు.సకాలంలో గుర్తింపు యాంజియోప్లాస్టీ వంటి ముందస్తు చికిత్సలు ఈ దీర్ఘకాల నష్టాన్ని నివారించడంలో కీలక పాత్రను పోషిస్తాయి.మూర్తి విజయవంతంగా కోలుకోవడం అదేవిధంగా యశోద హాస్పిటల్ రోగులకు అదునాతన వాస్కులర్ చికిత్సలను అందించడానికి కట్టుబడి ఉన్నాము అని చెప్పారు.మూర్తి తన సంరక్షణ బృందంతో తదుపరి మూల్యాంకనాలను అనుసరించాల్సిందిగా సూచించారు.అతను పూర్తిగా కోలుకోవాలని భావిస్తున్నామన్నారు. గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ, మలకేట్,హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా పేరొంది,వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే,అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తుంది.వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో యశోద గ్రూప్ మెడిసిన్,సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ,సబ్ స్పెషాలిటీలో భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందన్నారు.

# పినపాక తహసీల్దార్ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

**-పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం**



**పినపాక/తరంగాలు**

ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన పినపాక తాహసిల్దార్ పై కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం మంగళవారం డిమాండ్ చేశారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం, విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడంలో అలసత్వం వహించటం, తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండకపోవటం, ఇలా పలు విధాలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తాసిల్దార్ వ్యవహరిస్తున్న తీరు తమ కాంగ్రెస్ ప్రజా పాలనకు మచ్చ తెచ్చే విధంగా ఉందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా తమ ప్రభుత్వ పాలనను బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్న తహసీల్దార్ ను తక్షణమే కలెక్టరేట్ కు అటాచ్ చేయాలని రామనాథం, కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# షాదీముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసిన ఎం యల్ ఏ, కార్పొరేటర్ మంగళవారం రోజు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు హనుమకొండ క్యాంప్ ఆఫీస్ లో 3వ డివిజన్ కు చెందిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మరియు 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణి అనిల్ లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేయడం జరిగింది.

# రబీ ఉల్ అవల్ కా చాంద్ ముబారక్

**తరంగాలు/పర్వతగిరి:**

ఈ ఒక్క సంతోషం ముస్లిం కే కాదు ప్రతి ఒక్క మానవుల కోసం అల్లాహు తఅలా తన యొక్క మహబూబ్ హజ్రత్ మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రతి మానవుల కోసం కరుణా చూపడానికి పంపించినాడు.ప్రపంచం పై ఉన్న భూమి పై ఉన్న సమస్త మనవాళికి సమస్త జీవరాశికి అయనను చివరి ప్రవక్తగా అల్లా తఆలా పంపించారు.అయన యొక్క ప్రేమ ఎవరి వద్ద అయితే ఉన్నాధో వారి వద్ద ఈమాన్ వున్నది.ఈ ప్రేమ అందరు పొందడానికి ప్రవక్త జన్మించిన సెప్టెంబర్ నెలలో ఖాన్ ఖాహి ముహమ్మది అజ్మేరీ నుస్రతి యందు కల్లెడ గ్రామం మం// పర్వతగిరి జిల్లా వరంగల్ యందు ప్రతి రోజు అనగా 5/9/24 నుండీ 15/9/24 వరకు జాష్నే ఈద్ మిలాదున్నబి (సల్లల్లాహు అలైహి వసల్లం) వేడుకలు జరపడం జరుగుచున్నవి.ఈ వేడుకలు ప్రతి రోజు మగ్రిబ్ తర్వత పది రోజులు జరుపబడును.మజ్లిస్ తర్వత లంగరె ముస్తఫా (సల్లల్లాహు అలైహివసల్లం) భోజన సదుపాయం కలదు.ఆడవారి కోసం ప్రత్యేక పరదా సదుపాయం కలదు.15/9/24 రోజున గురువు అయిన హజ్రత్ సయ్యద్ షా మీర్ నుస్రత్ అలీ ఖాద్రీ,చిష్తి,సాబిరి జామ సలాసిల్ వద్దకు కల్లెడ నుండీ ఖాఫీల బయలు దెరును అందరు ఆహ్వానితులే.వీరికి బస్సు సౌకర్యం కలదు.

# బునాదిగాని,భీమాలింగం కాల్వ పూర్తి చేసి గోదావరి నీళ్లు అందించాలి





**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**

**తరంగాలు న్యూస్, ఆలేరు, ఆర్సీ:**

పాలకులు నిధులు కేటాంచి, బునాదిగాని కాల్వ వెంటనే పూర్తి చెయ్యాలని, భీమాలింగం కాల్వకి గోదావరి నీళ్లు అందించాలి అని లేని పక్షంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు. బునాది గాని కాల్వ పూర్తి చెయ్యాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బైకు ర్యాలీ అడ్డగూడుర్ నుండి బయలుదేరి మోత్కూర్, కూరెళ్ల, పల్లెర్ల,ఆత్మకూరు(ఎం)చేరుకున్న సందర్బంగా చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్బంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జహంగీర్ మాట్లాడుతూ, గత పద్దేనిమిదెండ్లుగా బునాదిగాని కాల్వ పూర్తి చేస్తామని, హామీలు ఇచ్చి, గెలచిన ఎమ్మెల్యేలు పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైనారని విమర్శించ్చారు. నిధులు కేటాంచకుండా, సమీక్షా సమావేశాలతో, సమస్య పరిష్కారం కాదని నిధులు కేటాయించి, స్థానిక ఎమ్మెల్యే ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయక పోతే, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి వేముల బిక్షం, గుండు వెంకటనర్సు, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య ,రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్య నారాయణ రెడ్డి, వి.గోపాల్ రెడ్డి, గునవైన స్వామి, బాషా బోయిన రాములు,టి. యాదయ్య వలిగొండ, భువనగిరి, గుండాల, అడ్డగూడూర్ మండలాల కార్యదర్శులు, సిర్పంగి స్వామి, దయ్యాల నర్సింహా, మద్దెపురం రాజు, బుర్ర అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లోవడియా రాజు, డివైఎఫ్ఐ నాయకులు గడ్డం వెంకటేష్, ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాలు, వనం ఉపేందర్, మద్దెల రాజయ్య, దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మే తెలంగాణ తల్లి

**-39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించిన కెవిపిఎస్ నాయకులు**




**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**

నర్సింహుల పేట మండల కేంద్రంలో వీర వనిత చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ మాట్లాడుతూ తోలితరం తెలంగాణ సాయుధ పోరటాయోధురాలు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ సురేష్, వీరగాని ముత్తయ్య, బత్తుల రమేష్, పూలమ్మ, మొగులగాని యాదగిరి, శీను, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మొక్క నాటించిన వన ప్రేమికుడు సమ్మయ్య

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**



వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని హై స్కూల్ సెంటర్లో విప్లవపోరు వీరనారి ఐలమ్మ. 39 వ వర్ధంతి సందర్భంగా నెక్కొండ రజక కుల పెద్దమనిషి రామారపు వీరస్వామి వారి ఆధ్వర్యంలో జాతీయ మహానంది అవార్డు గ్రహీత ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తనంతరం నెక్కొండ చెరువు మత్తడి వద్ద రామ సీతాఫలం మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మానవాళి ప్రాణ జీవరాసులకు చెట్లే జీవనాధారం కనుక నాటిన ఈ మొక్క ఎదిగి మంచి గాలి నీడ ఫలములు అందించాలని భగవంతుని వేడుకున్నారు. సమాజానికి చాకలి ఐలమ్మ అందించిన సామాజిక ఉద్యమం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పనిచేసే నేటి తరానికి భవిష్యత్ తరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన వీర నారిని కొనియాడి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రజక కుల సంఘం సభ్యులు రామారపు రాము.బొడ్డుపల్లి రాజు. రామారపు విజయ్. రామారపు జర్నలిస్టు రాము.ముణికుంట్ల వెంకన్న.సొల్లేటి యాదగిరి. పరకాల వీరస్వామి. బండి రామస్వామి. పొట్ల పెల్లి రాజు. సట్ల సురేందర్. బండి నరేష్. రామారపు నిఖిల్.ఎల్లయ్య. బిక్షంపతి. తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధురాలు వీరనారి
## చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం తెలంగాణలో ఎట్టి సాకిరి బానిసత్వాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ సాయుధ వీరవనితగా పేరుగాంచిన ఆకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని చాకలి ఐలమ్మ ఫౌండేషన్ చైర్మన్ సట్ల నర్సయ్య అన్నారు కేసముద్రం విలేజ్ చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఒక మహిళగా ఉండి వీరోచిత పోరాటానికి కొనసాగించి నేటి తెలంగాణ సాధనకు నాటి అయిలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమైందని దొరలు భూస్వాముల ఆగడాలను ఎండగడుతూ రోకలి బండను మర్లేసి కారంపొడిని కళ్ళల్లో కొట్టి భూమిపై హక్కును సాధించేందుకు కొడవలెత్తి నడుం బిగించిన ఐలమ్మ పోరాటాన్ని నేడు మానవాళికి ఎదురయ్యే ప్రతి సమస్యలను అదేవిధంగా మహిళలు ఎదుర్కొనే అవమానాలు అత్యాచారాలకు వ్యతిరేకంగా సాయుధ వీరనారి అయిలమ్మను నేటితరం మహిళలు స్ఫూర్తిదాయంగా తీసుకొని ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ మాజీ ఎంపీటీసీ సట్ల వెంకన్న, మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, తుంపిల్ల వెంకన్న, కొలిపాక బాబు,పోలేపల్లి వెంకట్ రెడ్డి, అశోక్, రాంబాబు,బండి వెంకన్న, కొమ్మారెడ్డి,మహేందర్, యాకన్న చారి, భీమ నాయక్, తదితరులు పాల్గొనడం జరిగింది

## సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
## మందుల కవిరాజు కోలాట బృందానికి చీరల పంపిణీ




**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**
నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు సూరిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ కోలాట బృందానికి ఇచ్చిన మాట ప్రకారం నేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మందుల కవిరాజు కోలాట బృందానికి నేడు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు ఎస్సీ కాలనీ పెద్దలు కోలాట బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మే తెలంగాణ తల్లి

**చాకలి ఐలమ్మ రూపాన్నే తెలంగాణ తల్లీ విగ్రహా రూపంగా ప్రకటించాలి**
**'చాకలి ఐలమ్మ త్యాగం ఐలమ్మ చరిత్ర వెలికితీత కోసం మాదిగ దండోరా - ఎమ్మార్పీయస్ నడిపిన పోరాటం చారిత్రాత్మకమైనది.**
**-ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం పెద్దలు ,అఖిల పక్ష నాయకులు , ప్రజా సంఘాల నాయకులు , జర్నలిస్ట్ నాయకులు, ఉద్యోగులతో కలిసి ఘనంగా నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ పక్షాన ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, పట్టణ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాదిగలు భాగస్వామ్యం అయ్యి ఐలమ్మ విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రత్యేకంగా మీడియా తో మాట్లాడుతూ ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆధిపత్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని మోస్తూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో దొరల గుండెల్లో సింహా స్వప్నమై నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ దొరలను గడీలనుంచి ఉరికించిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని, త్యాగాన్ని,పోరాటాన్ని, భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన పోరాట యోధురాలు, తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని కాపాడిన ఈస్వరాష్ట్ర ఆకాంక్షకు ఆయుషు పోసిన తెలంగాణతల్లి చాకలి ఐలమ్మనే అని అందుకే ఎమ్మార్పీయస్ సూత్రప్రాయంగా చాకలి ఐలమ్మ త్యాగాన్ని, పోరాటాన్ని గుర్తిస్తూ ఈ తరానికి తన చరిత్రను చాటిచెప్పేందుకు మొట్టమొదటి సారిగా ఐలమ్మ రూపమే సరిగ్గా లేని తరుణంలో చరిత్ర విస్మరణకు గురై ఆమె భౌతికరూపం కనుమరుగైన స్థితిలో ఏరూపంలో ఉన్నదో ఎవ్వరికీ కూడా తెల్వని సమయంలో "ఐలమ్మ పోరాట రూపాన్ని" సమాజానికి పరిచయం చేసింది దండోర ఉద్యమమే అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆ తల్లి స్ఫూర్తివంతమైన పాత్రను తెలియపరిచేలా 2003లోనే 'తల్లి తెలంగాణ' పుస్తకాన్ని రాసి చాకలి ఐలమ్మే మాకు తెలంగాణ తల్లి అని సగర్వంగా చాటిన చరిత్ర మందకృష్ణ మాదిగదే అని మన మహానీయురాలి పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించింది, సిద్ధాంతాపరంగా తల్లి రూపాన్ని పీడితవర్గాల ఆత్మగౌరవ చైతన్య పోరాట ప్రతీకగా భావిస్తూ దండోరోద్యమ ఫ్లెక్సీలో ఐలమ్మ చిత్రపటాన్ని పెట్టుకొని స్ఫూర్తిని ఇచ్చిన సంఘం దండోరే అని అన్నారు. అన్నిరంగాల్లో వెనుకబడిన తెలంగాణకు, మట్టి,వెట్టి బ్రతుకులు బ్రతికిన తెలంగాణకు, పోరాటం, తిరుగుబాటు, చైతన్యం కల్గిన తెలంగాణకు ప్రతిరూపంగా పట్టు చీరలు,బంగారు నగలు, కిరీటాలు పెట్టుకున్న రూపంలో ఉన్న విగ్రహాన్ని తెలంగాణ తల్లిగా చిత్రీకరించి బొమ్మలు పెట్టి కొలుస్తుంటే పట్టుచీరలు, బంగారు నగలు, కిరీటాలు పెట్టుకున్న దొరసాని కాదు తెలంగాణ తల్లి.దొరలను గడీలా నుంచి ఉరికించిన వీరనారి చాకలి ఐలమ్మే "తెలంగాణ తల్లి" అని సంచలనాత్మక ప్రకటనతో తల్లి త్యాగాన్ని ఆచరణాత్మకంగా అమలు పరిచిన ఘనత, రజకులను,అన్నివర్గాలను చైతన్యం చేస్తూ ఆమె జయంతి, వర్ధంతిలను నిర్వహించే స్పృహను కల్గచేసింది పలు డిమాండ్లను పెట్టి ఆమె జీవిత చరిత్రను అందరికి తెలిసేలా చేసింది ఎమ్మార్పియస్ పోరాటమే అని అందుకు చాకలి ఐలమ్మని ప్రస్తుత ప్రభుత్వం "తెలంగాణ తల్లిగా" ప్రకటించి గౌరవించాలని, చాకలి ఐలమ్మ రూపాన్నే తెలంగాణ తల్లీ రూపంగా ప్రజల ముందుకు అధికారికంగా తీసుకురావాలని అన్నారు.చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా అన్నీ గ్రామాల్లో నిర్వహిస్తూ ఆమె పోరాట చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేసెలా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని, ట్యాంక్ బండ్ పై ఐలమ్మ గారి విగ్రహాన్ని నెలకొల్పుతూ ఆమె చరితను తెలంగాణ పోరాట చరిత్రగా లిఖిస్తూ కీర్తించాలని అదే అసలైన నివాళి అని గుర్తుచేస్తున్నామని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం అని ఆధిపత్యం,అణిచివేతలతో దొరల చేతుల్లో బందీగా మారిన తెలంగాణను విముక్తి చేసేందుకు దొరల గుండెల్లో సింహా స్వప్నమై నిలిచి తన ధైర్య సహసాలతో పోరాట పటిమతో దొరలను గడిల నుంచి ఉరికించిన చాకలి ఐలమ్మని స్ఫూర్తిగా తీసుకుంటాం. అందుకు అణగారిన కులాలు ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిస్తూ తెలంగాణలోని అన్నివర్గాలకు మేలు చేసే రాజ్యాన్ని ఆకాంక్షిస్తూ ఐలమ్మ త్యాగాన్ని స్మరిస్తూ పోరాటాన్ని గుర్తుచేస్తూ సామాజిక ఉద్యమ జోహార్లు ప్రకటిస్తున్నాం అని అన్నారు.

# మహిళలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ వద్ద బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ,వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నిజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాములను,దొరల దేశ్ ముఖ్ లను, రజాకార్ల,పటేల్,పట్వారీల పెత్తనాన్ని,దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.కాల్మోక్త బాంచన్ దొర అన్న చెతులే బందూకూలు చేత బట్టి,భూస్వాముల,దోరల,దేశ్ ముఖ్ ల రజాకార్ల,పటేల్ పట్వారీల గుండెల్లొ రైలు పరుగెత్తించింది చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి




కోసం పోరాడి,తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత, వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మను ఇప్పటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి,బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మజదేవి, వనజ, బీసీ విద్యార్థి సంఘం కేయు ఇంచార్జి అరేగంటి నాగరాజు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హరిప్రసాద్, డా.ఒడితల రాము, దాడి రమేష్ యాదవ్,పెరుమాండ్ల అనిల్, పంజాల మధు,గంధసిరి శ్రీనివాస్,విక్రమ్,కొడారి అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా దీక్ష విరమణ

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష విరమింపజేసిన చాపర్తి కుమార్ గాడ్గే గత 17 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినటువంటి చాపర్తి కుమారస్వామి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా దీక్ష విరమింప చేసి ప్రత్యక్ష పోరాటంలో ముందుండి పోరాడుతానని అన్నారు.అన్ని ప్రజా సంఘాలు ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్నది గమనించి అభ్యర్థిస్తే చివరిగా దీక్ష విరమణ కు ఒప్పుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజక్క,ప్రొఫెసర్ డాక్టర్ కొంగ వీర స్వామి,అఖిల



భారత మహాత్మ జ్యోతి రావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్,పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్,కొడిపాక దేవిక,బీసీ రైటర్స్ వింగ్ చింతం ప్రవీణ్,చింతం రాజేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక హన్మకొండ ఉపాధ్యక్షులు రుద్రోజు నవీన్,వేదిక సలహా దారు దేవేందర్, రాజేష్ ఖన్నా,అరుణ అక్కధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పొదీల సాయిబాబా, సద్గుణ,మాదాసి సురేష్,తెలంగాణ కొమురయ్య, రొడ్డ మురళీ కృష్ణ,తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యురాలు గుంటుక నవ్య, సింగారపు అరుణ,బీసీ ప్రజా సంఘం నాయకుడు నాయని భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి...

**-బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రజిత్ అధ్యక్షతన లింగాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ' మన దేశ అభివృద్ధి దిశగా వెళ్తుంది అంటే అది మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ,వల్లనే అని అన్నారు.అలాంటి నాయకుడికి మద్దతుగా నిలిచి సభ్యత్వం పొందాలని చెప్పారు.ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులు సభ్యత్వ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గ కార్యకర్తలు బాధ్యతాయుతంగా సభ్యత్వం నమోదు చేయాలని కోరారు. గత పది సంవత్సరాల నుండి, నరేంద్ర మోడీ పాలన చూసి ప్రజలందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కంటె అభ్యర్థి,కంభంపాటి పుల్లారావు, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, అజ్మీర శ్రీను ఓ బి సి మెర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, గడ్డం ఆంజనేయులు, పార్లమెంటు కో కన్వీనర్ ' కట్ల రామచందర్ రెడ్డి, రాధాకృష్ణ, పృధ్వి, విజయ్, గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

తరంగలు / నర్సంపేట ఆర్సీ :-

నర్సంపేట పట్టణ సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది, బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు ' నాగేల్లి వెంకట నారాయణ గౌడ్, మాట్లాడుతూ' తెలంగాణ సమాజానికి చాకలి ఐలమ్మ అందించిన సామాజిక ఉద్యమ స్ఫూర్తిని మరించుకుని, భూమికోసం, భుక్తి కోసం, వ్యక్తి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అలియాస్( చిట్యాల ఐలమ్మ) నిజం నవాబుకు ఆయన తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లు నే కార్యాలయంగా మర్చిపోదామే 1895 సెప్టెంబర్ 26న సద్దుల బతుకమ్మ నాడు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురంలో ఆమె జన్మించింది. చిన్న వయసులోనే పాలకుర్తికి చెందిన నర్సయ్యతో వివాహం అయింది. పాలకుర్తి పరిసరాల్లో మల్లంపల్లి దురవద్ద కొంత భూమిని ఐలమ్మ కుటుంబం కవులుకు తీసుకొని సాగు చేసింది. ఇది పాలకుర్తి పోరుగునే ఉన్న విస్నూర్ గ్రామానికి చెందిన దేశముఖ్ రేపాక రామచంద్ర రెడ్డికి కోపం తెప్పించింది. దొర గడిలో వంతుల వారీగా విట్టి చేసే ఐలమ్మ కుటుంబం భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకోవడం సహించలేక పోయాడు. ఐలమ్మ భూమిని కాజేయాలని, ఆమెపండించిన పంటను గుండాలతో కొల్లగొట్టించాలని చూశాడు. ఐలమ్మ" ఆంధ్ర మహాసభ" నాయకులతో ఎర్రజెండా పట్టింది. పోరాడింది.' గుత్సల సంఘం ' సభ్యులు గ్రామస్తుల సహకారంతో పంటను తరలించుకు పోవడానికి వచ్చిన గుండాలను తరిమి కొట్టింది.ఐలమ్మ సాధించిన ఈ విజయం తెలంగాణలో ఊ పోరాటానికి నాంది అందించింది. చివరకు రైతాంగ సాయుధ పోరాటం సాగి వేలాది ఎకరాలు సాగు చేసుకునే రైతుల పరం అయ్యాయి. ఐలమ్మ 1985 సెప్టెంబర్ 1న తుది శ్వాస విడిచింది. ఉద్యమ నాయకుడు కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రత్యేక చొరవతో వేసిన సబ్ కమిటీ తెలంగాణ పాఠశాల విద్యలో ఆమె జీవితాన్ని పాఠ్యాంశంగాచేర్చింది. వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ యాడ్ కి ' చాకలి ఐలమ్మ' పేరు పెట్టిన ప్రభుత్వం ఆమె పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకుంది. అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్. గుండి రజిని కిరణ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపి నల్ల మనోహర్ రెడ్డి, డివిజన్ నాయకులు, డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి. ఎన్ ఆర్ ఐ సెల్ నాయకులు శానబోయిన రాజ్ కుమార్. బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె నాగరాజు. జాగృతి జిల్లా అధ్యక్షులు తడిగుప్పుల మల్లేష్. కౌన్సిలర్ ఎండి పాషా. రామ సాయం శ్రీదేవి. సుధాకర్ రెడ్డి. నాయకులు బండి రమేష్. మండల శ్రీనివాస్. వాసం కరుణ. మధ్య బోయిన సాంబయ్య. సంపంగి సాలయ్య. పైసా ప్రవీణ్. బి ఆర్ టి యు డివిజన్ నాయకులు కొల్లూరు లక్ష్మీనారాయణ. శివరాత్రి స్వామి. మడికొండ నరేందర్. ఎండి ఇర్ఫాన్. ఆంబోతు రాజు. బోలె పాషా. క్రాంతి. తదితరులు పాల్గొన్నారు



## దొంగను అరెస్ట్ చేసిన సుబేదారి పోలీసులు

**-బంగారం,స్మార్ట్ ఫోన్,కార్ తాళం, ఏటీయం కార్డులు స్వాధీనం**

తరంగాలు/హన్మకొండ క్రైమ్:



వృద్ధులకు కేర్ టేకర్ గా పనిని కుదుర్చుకొని వారి ఇంట్లోనే దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు.మంగళవారం సుబేదారి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...ఎల్లపు సాయికుమార్ తండ్రి కనకరాజు, వృత్తి పెయింటర్, ఊరు విజయ రామారావు పేట, అనకాపల్లి, విశాఖపట్నం చెందిన వ్యక్తి త్రాగుడుకు, జలసాలకు అలవాటు పడి ఈ క్రమంలో సుబేదారి ఏరియా బాలసముద్రంలోని వృద్ధులకు కేర్ టేకర్ గా పనిని కుదుర్చుకొని ఈ నెల 7వ తేదీన అట్టి వృద్ధులు నిద్రలో ఉండగా ఆ ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు,ఒక స్మార్ట్ ఫోన్,ఒక కీప్యాడ్ ఫోన్, ఒక కార్ తాళం, ఆంధ్రాబ్యాంక్ ఎటిఎం లను దొంగిలించి వరంగల్ రైల్వే స్టేషన్ వెళ్ళాడు. ఈ విషయం పై సుబేదారి ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న క్రమంలో సుబేదారి పోలీసులు మంగళవారం అదాలత్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా సుబేదారి పోలీసులు దొంగను పట్టుకున్నారు. అనంతరం విచారణ జరపగా అతనిపై గతంలో కూడా విశాఖపట్నం జిల్లా చీడకాడ పోలీస్ స్టేషన్లో మూడు కేసులు ఉన్నట్టు తెలిసింది.ఇతని వద్దనుండి నాలుగు జతల బంగారు చెవి కమ్మలు, ఒక బంగారు చైను, ఒక బంగారు నకిలీసు గొలుసు, ఒక స్మార్ట్ఫోన్, కీప్యాడ్ ఫోన్, ఒక కారు తాళం అలాగే ఆంధ్ర బ్యాంక్ డెబిట్ కార్డ్ లను స్వాధీన పరుచుకున్నారు. తదుపరి తగు చర్య నిమిత్తం ఇట్టి దొంగను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన ఏఎస్ఐ పాపయ్య, కానిస్టేబుల్ లియాఖత్ ఆలిని,సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి అభినందించారు.

## ఆదర్శ నగర్ లో వినాయకుడి పూజలో పాల్గొన్న పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :



నెక్కొండ పట్టణంలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో గణనాధుని ప్రతిష్టించారు.మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రామారావు శిరీష, రాము దంపతులు, ఏర్పాటుచేసిన పూజలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు' బక్కి అశోక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వీరితో పాటు మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు ' మాధడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు' ఈదునూరు ప్రభాకర్, ఏకాంతం,టిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సెంటర్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు అన్నదాన కార్యక్రమం.

తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-



నెక్కొండ మండలంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో నవత యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా. ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్. నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్. కొల్లి సుబ్బారెడ్డి. కుసుమ చెన్నకేశవులు. నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్రావుల మైపాల్ రెడ్డి. మోతే అఖిల్. పి ఏ సి ఎస్ చైర్మన్ మారం రాము. బొడ్డు పెల్లి రాజు. మాజీ ఉప సర్పంచ్ వీరభద్రం.తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:

కేసముద్రం పట్టణంలోని జమలాపురం కాలనీకి చెందిన ఈదుల కోమరయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం కేసముద్రం మండల మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల జిలేందర్, కట్కూరి కళ్యాణ్,మచ్చ వెంకటేష్,లంక రాజు,మచ్చ యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం రైతు వేదిక కార్యాలయంలో భారీ వర్షం నష్టం పై రివ్యూ

**-పట్ట నష్టాన్ని అధికారులు తప్పక నమోదు చేయాలి**
**-నిజమైన బాధితులకు వెంటనే పరిహారం అందేలా చూడాలి**
**-మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్,**

తరంగాలు/ ప్రతినిధి,కేసముద్రం:





భారీ వర్షాలు తీవ్రమైన వరదలతో రైతాంగం సామాన్య ప్రజలు, వర్తకులు అనేక విధాలుగా నష్టపోయారని ఆ నష్టాన్ని అధికారులు స్పష్టంగా నమోదు చేసి పరిహారం అందేలా చూడాలని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కేసముద్రంలోని అత్యవసర మండల స్థాయి పలు శాఖల అధికారులు వైద్యా,విద్యుత్,రెవెన్యూ, మిషన్ భగీరథ,అగ్రికల్చర్,ఆర్ అండ్ బి,గ్రామ సెక్రెటరీ లతో సమావేశం నిర్వహించారు.వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని భారీ వర్షం వరద ప్రవాహానికి నష్టపోయిన ప్రజలు రైతుల గ్రామాల్లో సమస్యలపై సంబంధిత అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అధికారులు నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని,ప్రజల కోసం పనిచేయాలని ఆదమరిస్తే వేటు తప్పదని హెచ్చరించారు.ముఖ్య సమస్యలు ఉన్న నీటిపారుదల పీర్,అర్,అండ్ బీ,అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరు రోజులుగా కొన్ని తండాల్లో గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువ ఉండడంతో సంబంధిత నీటిపారుదల అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల్లో పరిశుద్ధ పనులు వైద్య సేవలు విద్యుత్ తాగునీటి సరఫరా రహదారుల మరమ్మత్తుల విషయంలో అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరించాలి అని అన్నారు.వర్షం వళ్ళ నష్టపోయినటువంటి బాదితులకు ఇళ్ళు కూలిపోతే వెంటనే ఇందిరమ్మ గృహాలను ఇస్తామ్మన్నారు.ప్రమాదం తో ఎవరైనా చనిపోతే 5లక్షలు, గొర్రెలు మేకలు చనిపోతే 5,000,బర్రెలు,ఆవులు చనిపోతే 50,000వేల రూపాయలు సకాలంలో చెలిస్తాం అన్నారు. అధికారులు నష్టపోయిన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయాలని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు జారీ అలాగే త్రాగు నీరు,రవాణా, వ్యవసాయ నీటిపారుదలకు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, రావుల మురళి, సమ్మయ్య గౌడ్,వీరేష్ యాదవ్, బాదావత్ పవన్, అయూబ్ ఖాన్, నవాబ్, చిట్ల రవి ఓబీసీ మండల అధ్యక్షుడు చిట్ల సంపత్, తరాల సుధాకర్, విక్కి,రాంబాబు,పందుల సారయ్య, నూకల వెంకన్న,అరిగే విజేందర్,వివిధ శాఖల అధికారులు,జిల్లా సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు యూత్ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) చేయూత

**- వరద బాధిత తిరుమలరావు, తిరుపతిలకు ఆర్థిక సాయం**
**- రూ.5వేల చొప్పున అందించిన జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్**
**- మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి అభినందన**
**- నిధికి అత్యధిక చేయూతనందిచినందుకు సత్కారం**

తరంగాలు న్యూస్- మరిపెడ





నిరుపేద జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎప్పుడు అండగా ఉంటుందని, ఆకేరు వరదతో తీవ్రంగా నష్టపోయిన ఉల్లేపల్లి జర్నలిస్టులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు చేయూతనందిస్తున్నట్లు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన వరద ముంపునకు గురైన ఉల్లేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టులు వంకాయలపాటి తిరుమలరావు, మాలోతు తిరుపతి లను సభ్యులతో కలిసి పరామర్శించారు. అనంతరం వారికి యూనియన్ తరపున రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లేపల్లిలో ఇందటి ఉపద్రవం ఊహించని పరిణామమని, తెల్లవారుజామున వరద ఉధృతి రావటంతో గ్రామంలో అంతా మేల్కొని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారన్నారు. కష్టసమయంలో యూనియన్ జర్నలిస్టులకు అండగా నిలుస్తుందన్నారు. సంఘము ఆధ్వర్యంలో తిరుమల రావు, తిరుపతి నాయక్ లకు వారిద్దరికొకంటికి 5వేల రూపాయల చొప్పున 10 వేల రూపాయలను ఆర్థిక తోడ్పాటును అందించి చేయూత నిచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. అంతేగాక ఇటీవల కాలంలో వరద బాధితుల కోసం టియుడబ్ల్యూ జే (ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సహకారంతో సీఎం సహాయక నిధిని సేకరించినట్లు తెలిపారు. దానికి మరిపెడ మండలం నుండి కృషిచేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం డీ రియాజ్ పాషా ను ఈ సందర్భంగా అభినందిస్తూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య, మరిపెడ మండలం కార్యదర్శి మచ్చ రాజేష్, కురవి మండల అధ్యక్షులు గుంటిసురేష్,జర్నలిస్టులు పసునూటి వేణుగోపాల్, పోతుల గోవర్ధన్, బోడ శ్రీనివాస్, ప్రవీణ్ నాయక్, శ్రీ కుమార్,తదితరులు ఉన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## కనీస అవసరాలకు నీటిని నిలువ చేసుకోవడానికి

# ఇబ్బంది పడుతున్న "రాకాసితండా" వాసులు

–డ్రమ్ములు వితరణ చేసిన ఆర్మీ (రవి)యూత్ అసోసియేషన్



**తరంగాలు/ఖమ్మం ప్రతినిధి:**
రాకాసితండాలో వరద ప్రవాహంతో ఇండ్లు, ఇండ్ల పరిసర ప్రాంతాలు పూర్తిగా ధ్వంసమైన పరిస్థితి ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు స్వచ్ఛంద సంస్థలు, పలు ఆర్గనైజేషన్స్ తండా వాసులను ఆదుకుంటున్న నేపథ్యంలో వరద ధాటికి ఇంటి పరిసరాలలో ఉన్న నీటి సంపులు పూర్తిగా ధ్వంసం అవడంతో కనీస అవసరాలకు నీటిని నిలువ చేసుకునే పరిస్థితి లేక తండావాసులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి. ఆర్మీ యూత్ అసోసియేషన్ వారి సారథ్యంలో తండాలో నివసించే 80 కుటుంబాలకు నీటిని నిలువచేసే డ్రమ్ములను అందచేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో షేక్ సిలార్,ఉన్నాం రాజశేఖర్,బానోతు మోహన్,బానోత్ మల్లికార్జున,బానోత్ వినోద్,తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రమేష్, మోహన్ ఇతరులు పాల్గొన్నారు వరద ప్రవాహానికి పూర్తిగా నిరాశ్రేయులుగా ఉంటున్న గిరిజనులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుతున్నారు.

## పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద

# సేవా సంస్థ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి

–ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా పదివేల రూపాయల విరాళం,,
–బనిశెట్టి విజయ వెంకటేష్ లనుఅభినందించిన ఎమ్మెల్యే మురళి నాయక్,
–ప్రతి ఒక్కరి సేవా గుణం కలిగి ఉండాలి,




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి పదివేల రూపాయల ఎస్బిఐ బ్యాంకు చెక్కును మహబూబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, అధ్యక్షతన జరగగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ సీఎం సహాయనిధికి చిరు వ్యాపారి బనిశెట్టి విజయ వెంకటేష్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తన కు కలిగిన దాంట్లో కొంచెం కొంచెం దాచుకుని ఈ రీతిగా 10000, రూపాయలు అందజేయడం అభినందనీయమని తుఫాను ఉధృతికి నీటిలో కొట్టుకుపోయి ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలకు ఈ సహాయనిధి వెళ్తుందని ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో కొంచెం సహాయం చేసేందుకు ముందుకు రావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు, అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, మాట్లాడుతూ బనిశెట్టి వెంకటేష్ దంపతులు పిడిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు 10 సంవత్సరాలకు పైగా చేస్తున్నారని ప్రతి ఒక్కరూ సేవ దాతృత్వం కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు, బ నిశెట్టి విజయ వెంకటేష్ సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ మాకు ఉన్న దాంట్లో కొంచెం ఇతరులకు పెట్టాలని మా తండ్రిగారు చక్రపాణి, చెప్పారని ఆయన చెప్పే మాటలను మేము ఆచరిస్తామని ఆ దేవుని దయ మీ అందరి ఆశీర్వాదాల తో భవిష్యత్తులో ఎన్నో గొప్ప కార్యాలు సేవ కార్యక్రమాలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్రంలో మంచి పరిపాలన చేస్తున్నారని అందుకు సహాయంగా మేము ఈ చిన్న కార్యక్రమం చేస్తున్నామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో కేసముద్రం టౌన్ అధ్యక్షులు రావుల మురళి, నవాబ్, తరాల సుధాకర్,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిఐ పి సి కార్యకర్తలను బెదిరింపులకు

# గురి చేస్తే ఊరుకునేది లేదు

–ఏటి ఆంజనేయులు
–సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:–**
చెన్నారావుపేట మండలంలోని కొంతమంది ప్రభుత్వ అధికారులు తమ ఆఫీసు పైన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సమాచారం కొరకు దరఖాస్తు చేస్తే ఆ అధికారి తప్పుడు సమాచారం ఇవ్వడం వలన పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది తప్పులు చేసే అధికారులు ఎవరైనా సరే లంచం తీసుకునే అధికారులు ఎవరైనా సరే వారిని చట్టం పరిధిలోనే శిక్షించే పనిలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఉంటుందని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు. అన్నారు అవినీతి లేని సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడే ఏకైక సంస్థ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అని అన్నారు ఏ అధికారి అయిన తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ కార్యకర్తలను బెదిరింపులకు ప్రలోభాలకు గురి చేసినట్లయితే కచ్చితంగా వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వానికి అవినీతి అధికారుల చిట్టాను సేకరించి వారిని ఉద్యోగాల నుంచి తొలగించే వరకు కార్యాచరణ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు మల్లాడి వీర రెడ్డి జిల్లా కన్వీనర్ జిల్లా కన్వీనర్ మధ్యబోయిన రమేష్ నియోజకవర్గాల ఇంచార్జ్ జాటోతు యాకూబ్ చెన్నారావుపేట అధ్యక్షులు గోపి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు గూడపు అమరేందర్ ఉపాధ్యక్షులు మనుబోతుల శివకుమార్ మండల ప్రధాన కార్యదర్శినామిండ్ల రమేష్ యూత్ ప్రధాన కార్యదర్శి చేలకలపల్లి రాజు ఈరోజు ములుగు కలెక్టర్



కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా చిలకలపల్లి నరసింహా స్వామి పై సమాచార హక్కు చట్టం ద్వారా తన ఉద్యోగరీత్యా కేసులు ఏసీబీ దాడులు అని ప్రమోషన్లు జైలు జీవితం గడిపినప్పుడు అతనికి జీతం వచ్చిన రాలేదన్న విషయంపై చట్టం వేసి సమాచారాన్ని తీసుకునే కార్యచరణలు చేపట్టినారు

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో

# పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి.



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :–**
నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన రుద్రగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి. మాట్లాడుతూ మన దేశ అభివృద్ధి దిశగా వెళ్తుంది అంటే అది మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ. వల్లనే,అలాంటి నాయకునికి మద్దతుగా నిలిచి సభ్యత్వం పొంది, ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులు సభ్యత్వ కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు.నర్సంపేట నియోజకవర్గ ప్రతి కార్యకర్త భాధ్యతయుతంగా సభ్యత్వ నమోదులు చెయ్యాలని కోరారు.గత 10 సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ పాలన చూసి ప్రజలందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంటేస్టేడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు,నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,అజ్మీరా శ్రీను,ఓ బి సి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి తడుక అశోక్,జిల్లా అధికార ప్రతినిధి మాల్యాల వినయ్. కునమల్ల పృధ్వీ,పంజాల రాము,మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్. జూలూరి మనీష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఈర్ల నాగరాజు,రుద్రగూడెం గ్రామ బూత్ అధ్యక్షులు ఈర్ల రవి.యువమోర్చ అధ్యక్షులు గుగులోతు తిరుపతి, మండల సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభాకర్

# కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

–50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర సామాగ్రి అందజేసిన సమ్మి గౌడ్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం పట్టణం జమలాపురం గ్రామం కి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది ఈదుల ప్రభాకర్, తండ్రి ఈదుల కొమురయ్య మృతిచెందాగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులు మృతుని భార్య పద్మ,కుమారులు ప్రభాకర్, యాకన్న,వెంకటేష్, కూతురు రజితలను పరామర్శించి మృతుడు కొమురయ్య దశదినకర్మకు 50 కేజీల బియ్యం,నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు.

### కంచ వీరయ్య మరణం బాధాకరం

**సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్**

ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కంచ వీరయ్య మరణించిగా వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు ఎం సిపిఐ యు జిల్లా పార్టీ కార్యదర్శి కంచ వెంకన్న, బీరయ్యలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించి,మా సహాయ సహకారాలు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, చిలువేరు సాయి గౌడ్, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు బాలు, విజయ్, భూక్య,ఎల్ఐసి ఉప్పలయ్య, పబ్బతి సారంగం,చాగంటి రాము,ఎటురోజు సత్యనారాయణ, ఆవుల బాబు,తండ శ్రీను, దుష్యంత్, పవన్, సంజు, నితిన్,కళ్యాణ్, దేవా ఆకాష్,సిద్దు, విజయ్, ప్రశాంత్,శ్రీకాంత్, బాలాజీ,చిన్ని, సిద్దు



శివాజీ,కిట్టు, సురేష్, కళ్యాణ్,నవీన్,బాబు, బిక్షపతి, లావణ్య,పద్మ, రమ,మణి,రాజా, బాబురావు వెంకటమ్మ వెంకటయ్య,చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## శ్రితన్ పుట్టినరోజు సందర్బంగా

# ప్రభుత్వం పారశాలలో పండ్లు పంపిణీ,





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన బబ్బురు సతీష్ కుమారుడు శ్రీతన్ పుట్టినరోజు సందర్భంగా అర్పణపల్లి గ్రామం లో ప్రభుత్వ పాఠశాలలో 80 మంది విద్యార్థులకు పౌష్టిక ఆహారమైన పండ్లు పల్లి పట్టీలు అందజేయడం జరిగింది..పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అని చెప్పారు. చదువు మన తలరాతను మారుస్తుంది ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఎదగాలని, ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రభుత్వ పాఠశాల స్కూల్ పిల్లలు ఉద్దేశించి సందేశానిచ్చారు ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం ఉపాద్యా బృందం,మహబూబాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంధసిరి శ్రవణ్,మోడెం రాజు, గంధం సంతోష్, బబ్బురు సందీప్,శ్రీకాంత్ గంధసిరి సంతోష్, చెన్నబోయిన సతీష్,తదితరులు పాలుగోన్నారు.

# వరదలకు దెబ్బతిన్న వ్యవస్థ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

-మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న వ్యవస్థల పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, పునరుద్ధరణపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో ఇటీవలి విపత్తు వల్ల అన్ని శాఖలు కలిపి రూ. 729.68 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. సమీక్ష లో శాఖల వారిగా శాశ్వత పునరుద్ధరణ, తాత్కాలిక మరమ్మత్తులకు అయ్యే ఖర్చుపై మంత్రి సమీక్షించారు. యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు మరుసటిరోజే చేపట్టినట్టు, వ్యవసాయ విద్యుత్ పునరుద్ధరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్డు, కల్వర్టు ల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పంట నష్టం సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి వనరుల మరమ్మత్తుల్లో వేగం పెంచాలన్నారు. ముంపు ప్రాంతాల వారికి త్రాగునీటి సరఫరా చేపట్టినట్లు అన్నారు. అన్ని శాఖలు సమన్వయం తో పనిచేసి, ప్రజల ఇబ్బందులు తీర్చాలన్నారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం వారి వారి ఖాతాల్లో జమకు చర్యలు చేపట్టామన్నారు. పంట నష్టం సర్వే పూర్తి కాగానే, రైతుల ఖాతాల్లో ఎకరాకు 10 వేల చొప్పున జమచేస్తామన్నారు. నష్టపోయిన ప్రతిఒక్కరికి ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**తరంగాలు /ప్రతినిధి,కేసముద్రం:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వరద బాధితుల పరామర్శించారు. అనంతరం ఆయన ఆదేశాల మేరకు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి,ఆధ్వర్యంలో ఉప్పరపల్లి రోడ్డులోని బ్రిడ్జి పక్క నుండి గురు మందిరం వరకు వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓలం శ్రీనివాస్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకటేశ్వర్లు,మండల ప్రధాన కార్యదర్శులు గాంతి వెంకటరెడ్డి,బోగోజు నాగేశ్వర చారి, కంచు సురేందర్, గడ్డం సంతోష్ ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

-దబ్బికార్ మల్లేష్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతంరెడ్డి కోరారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ విరోచిత పోరాటం చేశారని చెప్పారు పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆమె నడిపిన ఉద్యమాలు నేటికీ గుర్తున్నాయన్నారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అవుతా సైదులు నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బోయిన్ పల్లి మార్కెట్ తుమ్మల యువసేన ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో యువ నాయకుడు తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వరద ముంపు బాధితుల సహాయార్థంలో భాగంగా ఓయూ జేఏసీ నాయకులు, తుమ్మల అభిమాని, ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ స్టేట్ సెక్రటరీ బాదావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ తుమ్మల యువసేన సభ్యులు దాదాపు మూడు టన్నుల కూరగాయలను యువ నాయకుడు తుమ్మల యుగంధర్ కి అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ముంపు ప్రజల సహాయంలో ప్రతి ఒక్కరూ భాగం అవ్వాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నుండి ఖమ్మం వచ్చి కూరగాయల రూపంలో సహాయం చేసిన లక్ష్మణ్ నాయక్ నీ వారి మిత్రులను అభినందించారు. లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ భారి వరదల వల్ల ముంపునకు గురైన మున్నేరు పరివాహక ప్రాంతవాసులకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువనేత డాక్టర్ తుమ్మల యుగంధర్ కంటిమీద కునుకు లేకుండా, అవిశ్రాంతంగా కష్టపడి ముంపు ప్రజలకు చేస్తున్న సేవలకు తోడుగా ఈ కూరగాయల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఖమ్మం ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తుమ్మల కి ప్రతి ఒక్కరు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ తుమ్మల అభిమానులు తుమ్మల యువసేన సభ్యులు బి. కృష్ణారెడ్డి, మేకల నరేష్, ముంజ శ్రీనివాస్, పి. అంజి, శివ, వినోద్, బి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 65 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రెవెన్యూ ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల చెక్కులతో పాటు వైరా నియోజకవర్గంలోని సింగరేణి , మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండ మండలాలకు సంబంధించిన మొత్తం 65 మంది చెక్కులను లబ్దిదారులకు క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ జాప్యం లేకుండా.. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా నాయకులు చావా శివరామ కృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మద్ది కిషోర్ రెడ్డి, మందపల్లి నాగమణి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంపటి రవి, శేఖర్ రెడ్డి, నాగేశ్వరరావు, డీవీఆర్ బాబు, ఉమ్మినేని కృష్ణ, ఇమ్మడి తిరుపతి రావు, కోట వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 31 వ వర్ధంతి



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-** 10/09/2024 రోజున నర్సంపేట భూమికోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం. నిజం రాజు నిరంకుషత్వానికి ఎదురోడి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ. వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట టీ న్యూస్ రిపోర్టర్ గొడిశాల సదానందం గౌడ్. దిశ రిపోర్టర్ హింగే మురళి తదితరులు పాల్గొన్నారు

## మున్నేరు వంతెనలపై 24X7 ట్రాఫిక్ విధులు

-ఖమ్మం ట్రాఫిక్ పోలీస్





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మున్నేరు వంతెనలపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా 24X7 పర్యవేక్షిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. ఖమ్మం నగరంలో కొని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన స్పాన్ బెరింగ్ పక్కకు జరగడంతో మరమ్మత్తుల కోసం వంతెనపై రాకపోకలు నిలిపివేశారని,ఈ నేపథ్యంలో మిగిలిన రెండు వంతెనలపై పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రించాలనే ఉద్దేశ్యంతో కాల్వవడ్డు మున్నేరు వంతెన, కరుణగిరి వంతెనపై ట్రాఫిక్ విధుల కోసం 26 మంది అదనపు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కేటాయించారని తెలిపారు. సీపీ ఆదేశాల మేరకు కాల్వవడ్డు మున్నేరు కరుణగిరి వంతెనలపై ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ కాకుండా షిఫ్ట్ డ్యూటీలతో 24X7 వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరిస్తున్నామని తెలిపారు.

## 31వ డివిజన్ న్యూ శాయంపేట లో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** శ్రీ లక్ష్మీ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 31వ డివిజన్ న్యూ శాయంపేట లో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహిళలు కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. గణేషుని నవరాత్రుల పవిత్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళలు వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వినాయకునికి ప్రీతికరమైన ఉండ్రాళ్ళను నివేదించి రాష్ట్రంలో ప్రకృతి వైపరిత్యాలు ఏర్పడకుండా చూడాలని దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు,కమిటీ నాయకులు ఆరెల్లి దేవి, నర్మేటి స్వప్న, సామల సోనీపల్లవి , రామ రమ్య, వద్ది కవిత తదితరులు పాల్గొన్నారు.

## 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ పథకం కోసం విద్యుత్ మీటర్ కు దరఖాస్తు చేసుకోవాలి

ఏఈ పాండు నాయక్



**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట** నర్సింహులపేట మండలోని గృహ జ్యోతి పథకం కోసం కరెంటు మీటర్ లేని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ వారు ఒక అవకాశం కల్పిస్తుందని మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ పాండు నాయక్ ఓ ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులు తెల్ల రేషన్ కార్డు,ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు తో పాటు ఇంటి పన్ను రసీదు, ఆధార్ కార్డు, మరియు 938 రూపాయలను లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్, అసిస్టెంట్ లైన్మెన్,విద్యుత్ శాఖ వారికి చెల్లిస్తే వారు విద్యుత్ మీటర్ ను అమర్చడం జరుగుతుందన్నారు. ఈనెల 17వ తారీఖున ప్రజా పాలన ఉన్నందున ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని ఆ మీటర్ గల నెంబర్ ను ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని 200 యూనిట్ల గృహజ్యోతి పథకమును ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత



చిట్యాల( చాకలి) ఐలమ్మ గారి 39వ వర్ధంతి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ భవనములో ఘనంగా. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న. ఏ ఐ టి యు సి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు. మరియు సిపిఐ నాయకులు పాల్గొనడం జరిగింది

తరంగాలు

Tharangalu Daily News Paper

# బాణసంచా విక్రయకేంద్రాలపై దాడులు

**-ఏసీపీ నందిరామ్ నాయక్...**



**తరంగాలు /వరంగల్ క్రైమ్ :**
వరంగల్ నగరంలో ఏసీపీ నందిరామ్ నాయక్ పలు బాణసంచా విక్రయకేంద్రాలపై దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఓల్డ్ స్టాక్,లైసెన్స్ అనుమతులు అదేవిధంగా దుకాణాలకు కావల్సిన జాగ్రత్తలు పరిశీలించారు. ముఖ్యంగా జనవాసాల్లో ఏర్పాటు చేసుకున్న విక్రయకేంద్రాల్లో ఎక్కువగా దృష్టి సారించారు.బాంబులు విక్రయించే క్రమంలో ప్రికాషన్స్ తీసుకోవడమే కాకుండా సామన్యులకు ధరలను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఏసీపీ నందిరామ్ నాయక్ కోరారు.ఈ తనిఖీ ల్లో మీల్స్ కాలనీ సిఐ మల్లయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలి

**-వరంగల్ ట్రాఫిక్ ఎస్సై కిరణ్**



**తరంగలు/వరంగల్ క్రైమ్:**
ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ట్రాఫిక్ ఎస్సై సి కిరణ్ హెచ్చరించారు.మంగళవారం వరంగల్ పోచంమైదానం లో వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై సి కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు సంబంధించిన రికార్డులన్నీ కలిగి ఉండాలన్నారు.ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవన్నారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని, చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ , మద్యం సేవించి వాహనాలు నడప రాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు, వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,ట్రిపుల్ రైడింగ్, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేల వాహనాలకు అదనపు సైలెన్స్ ర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిబ్బంది ఎస్ఐ సి కిరణ్ పాల్గొన్నారు

# దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**-బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ మండలంలోనీ అంబేద్కర్ సెంటర్లో బిజెపి మండల అధ్యక్షుడు నాయిని అశోక్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరైయ్యారు. వీరితోపాటు అసంబ్లీ కన్వీనర్, అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ్ నరసింహారాములు, కంటేస్ట్ అభ్యర్థి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, అజ్మీర శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, కార్యదర్శి రాధాకృష్ణ, అధికార ప్రతినిధి శ్రీరంగం సాగర్, మల్యాల వినయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగరపు సురేష్, కనపర్తి సతీష్ రావు. పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విశ్వ గురుభారత్ గా తయారవుతున్న మన భారతదేశాన్ని 2047 లోపు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం శక్తివంతమైన బీజేపీ తోనే సాధ్యమని,ఆ సంకల్పన్ని సాధించే దిశగా భారత ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మార్గదర్శనంలో కేంద్రమంత్రి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి. నాయకత్వంలో జాతీయ స్థాయి నుంచి ప్రతి రాష్టం, నగరం, గ్రామం, బూత్ స్థాయి వరకు పార్టీని మరింత విస్తరించేలా ప్రతిష్టత్మకంగా చేపట్టబడింది ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమనీ అన్నారు.18కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ దేశన్ని అభివృద్ధిలో, ప్రజల సంక్షేమంలో వికసింప చేస్తున్న భారతీయ జనతా పార్టీలో సభ్యులం అయ్యేందుకు, వికసిత భారత నిర్మాణంలో భాగమయేందుకు ఇది ప్రతి ఒక్కరికి చక్కని అవకాశం కాబట్టి నెక్కొండ మండలంలోని ప్రజలకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం అందించి, వారిని సైతం విశ్వగురు భారత్ నిర్మాణంలో భాగం చేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. కరోనా ప్రపంచం మొత్తం అతలాకుతలం అవుతున్న వేళ, ప్రధాని నరేంద్ర మోదీ.ఉచిత వాక్సిన్, ఉచిత రేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. ఏలాంటి విపత్తులు ఎదురైనా దేశాన్ని కంటికి రెప్పలా కాపాడేది కేవలం బీజేపీ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. బిజెపి అంటే కుటుంబ పార్టీ కాదు, నూట నలభై కోట్ల మంది భారతీయుల కుటుంబం పేరు అని అన్నారు. అనంతరం సీనియర్ నాయకులకు, యువకులకు సభ్యత్వ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, తాళ్లూరి లక్ష్మయ్య, దామరచర్ల రామారావు, రాంపల్లి రాజగోపాల్, గడ్డల సతీష్, కాసుల రంజిత్, శ్రీరంగం సంపత్, కందుకూరి వెంకన్న, బొమ్మనపల్లి జయప్రకాష్, ఏం మల్లయ్య, లౌడియా శ్రీనివాస్, లావుడియా లక్పతి, కోల మహేష్ సూత్రపుశ్రీనివాస్, మహేష్, సుమన్, నవీన్, గణేష్, అజయ్, మహేందర్, రమేష్, సునీల్, సందీప్, భీమన్న, గుడ్ల కొండ వెంకన్న చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కొర్ర కృష్ణకాంత్ నాయక్

**-సన్మానించిన అడవిదేవులపల్లి మండల ప్రజా ప్రతినిధులు**



**తరంగాలు ప్రతినిధి /అడవిదేవులపల్లి:**
అడవిదేవులపల్లి మండలం బంగారుకుంట తండా గ్రామపంచాయతీకి చెందిన కొర్ర కృష్ణకాంత్ నాయక్ గణిత ఉపాధ్యాయుడిగా మిర్యాలగూడ పట్టణము లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్నారు.నిరుపేద కుటుంబంలో జన్మించి వారు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గత 15 సంవత్సరాల పేద విద్యార్థులకు ఎన్నో ఉన్నత స్థాయికి చేర్చాడు. ఈ సందర్భంగా వారి సేవలను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ గుర్తించి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మెరుగైన విద్యను పేద పిల్లలకు అందిస్తున్న సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి రవీంద్రభారతి ఆడిటోరియం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా అడవిదేవులపల్లి మండల మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పిటిసి కుర్ర సేవా నాయక్, అడవిదేవులపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచర్ల మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ శ్రీనివాస్ లు మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు లోని వారి స్వగృహమునకు వెళ్ళి రాష్ట్ర ఉత్తమ అవార్డు పొందినందుకు అభినందించి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియయజేశారు. ఈ కార్యక్రమములో యువజన నాయకులు



పాతులోతూముని నాయక్, బాసు నాయక్, కుర్ర శ్రీను,బాబు రావు,రంగా,ముని, వాల్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం విషయమై ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకుంటుంది

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రజారోగ్యం విషయమై ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లాలో ఏఎన్సి నమోదులు వంద శాతం చేపడుతూ, వారిని వైద్య, ఆరోగ్య శాఖచే నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో డెలివరీ అంచనా తేదీ వున్న గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గర్భిణులతో ప్రతిరోజూ టచ్ లో ఉండి,వారి ఆరోగ్య విషయమై సలహాలు సూచనలు చేస్తూ, సాధారణ ప్రసవానికి చేపట్టాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చుట జరుగుచున్నట్లు అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో 444 మంది గర్భిణుల డెలివరీ అంచనాలున్నట్లు గుర్తించి, వారిపట్ల ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రస్తుత వరదల సందర్భంలో ఈ గర్భిణీల్లో 7 మంది డెలివరీలు జరిగాయన్నారు. ఇట్టి వారిని వైద్య, ఆరోగ్య సిబ్బంది 108, 104 వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రసవాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అంచనా డెలివరీ తేదీ ఉన్న గర్భిణీలు సమయానుసారంగా వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 896 వైద్య బృందాలతో 2,96,642 కుటుంబాలను సందర్శించి, 10,45,774 మంది ఆరోగ్య సర్వే చేశామన్నారు. ఇందులో 9,299 మందికి జ్వరం, 379 మందికి డయేరియా ఉన్నవారికి చికిత్స అందించామన్నారు. 65,832 మందికి మందులు అందించినట్లు, 510 మందికి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు, ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ, నిరంతరం అందుబాటులో ఉంటూ,మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యాధికారులు,వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# తృతీయ సంవత్సరం గణపతి ఉత్సవాల్లో భాగంగా అభిషేకం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
గ్రేటర్ వరంగల్ 14 డివిజన్ మణికంఠ కాలనీలో శ్రీ మహాగణపతి మండపం వద్ద తృతీయ సంవత్సరం గణపతి ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం ఎనిమిది గంటలకు అభిషేకం కార్యక్రమం జరిగింది. పంచామృతలతో,పండ్లు పూలతో స్వామివారికి గణనాథునికి అభిషేకంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ అభిషేక కార్యక్రమాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు ఈ కార్యక్రమంలో మణికంఠ కాలనీ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులైన పోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కాలనీ పెద్దలు మహిళలు పిల్లలు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**